RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్ | గురువారం | పేజీలు : 4
సంపుటి : 3, సంచిక : 144 | మే 1, 2025 | వెల : రూ.3-00



పేదింటి చదువుల ఆణిముత్యం

4లో..



# విద్యతోనే మార్పు

- క్వాలిటీ ఎడ్యుకేషన్ ప్రజా ప్రభుత్వ టార్గెట్
- 'టెన్త్' ఫలితాల రిలీజ్ ప్రోగ్రామ్‌లో సీఎం రేవంత్ రెడ్డి

**వేద న్యూస్, హైదరాబాద్ :**

దేశంలో సమూలమైన మార్పు రావాలంటే ప్రతి వారికీ నాణ్యమైన విద్యను అందించాలన్న లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. బుధవారం రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదవ తరగతి పరీక్షా ఫలితాలను విడుదల చేశారు. 2025 మార్చి 21 వ తేదీ నుంచి ఏప్రిల్ 4 వ తేదీ వరకు జరిగిన ఈ పది పరీక్షల్లో ప్రభుత్వ, ప్రైవేటు కలిపి మొత్తంగా 5,07,107 మంది విద్యార్థులు హాజరయ్యారు. రెగ్యులర్‌గా 4,96,374 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా వారిలో 92.78 శాతం ఉత్తీర్ణత సాధించారు.

ఈ పరీక్షల్లో బాలురకంటే బాలికలు మెరుగైన ఫలితాలు సాధించారు. బాలికలు 94.26 శాతం, బాలురు 91.32 శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రైవేటుగా 10,733 మంది హాజరు కాగా, వారిలో 57.22 శాతం ఉత్తీర్ణత సాధించారు. రాష్ట్రంలోని 4,629 పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణత సాధించాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు ముఖ్యంగా రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రైవేటు సంస్థలకన్నా మెరుగైన ఫలితాలు సాధించడం పట్ల సిబ్బందిని, అధ్యాపకులను, విద్యార్థులను అభినందించారు. ప్రైవేటుకన్నా ప్రభుత్వ పాఠశాలలు మెరుగైన ఫలితాలు సాధించడం ప్రజా ప్రభుత్వం పనితీరుకు గీటురాయి అని అన్నారు. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే ఉందని బలంగా విశ్వసిస్తున్నామని, బసవన్న స్ఫూర్తితో ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు.

ఈ ఫలితాల విడుదల కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, షబ్బీర్ అలీ, హర్కర వేణుగోపాల్ రావుతో పాటు విద్యా శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కేంద్ర నిర్ణయంపై సీఎం రేవంత్ రెడ్డి హర్షం

## జనాభా లెక్కల్లో కులగణన చేయాలని కేంద్రం నిర్ణయం

**వేద న్యూస్, హైదరాబాద్ :**



జనాభా లెక్కల్లో కులగణన కూడా చేయాలన్న కేంద్ర నిర్ణయం పట్ల సీఎం రేవంత్‌రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ నేడు చేసింది, రేపు దేశం అనుసరిస్తుందని రుజువైందని సీఎం వ్యాఖ్యానించారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర కేబినెట్‌కు ధన్యావాదాలు తెలుపుతూ సీఎం ఎక్స్‌లో ట్వీట్ చేశారు. కులగణన కోసం కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలోని జంతర్ మంతర్లో ఆందోళన చేయడంతో దేశవ్యాప్తంగా పోరాటం చేసిందన్నారు. రాహుల్‌గాంధీ ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ తన విజన్‌ను పాలసీగా వచ్చేలా చేయడం గర్వకారణమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఓబీసీల సాధికారత కోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న చర్యలు దేశానికి స్ఫూర్తిని కలిగించడంతో పాటు అనుసరించేందుకు అంగీకరించడం గర్వంగా ఉందని సీఎం రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా కులగణన చేయాలని భారత్ జోడో యాత్రలో మొదటిసారి రాహుల్ గాంధీ డిమాండ్ చేశారని ప్రస్తావించారు. రాహుల్ విజన్ మేరకు దేశంలోనే తొలిసారిగా తెలంగాణలో కులగణన చేపట్టినట్లు రేవంత్‌రెడ్డి వివరించారు.



# బసవేశ్వరుని బోధనలు స్ఫూర్తిదాయకం

- కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వేద న్యూస్, వరంగల్ :**

బసవేశ్వరుని బోధనలు స్ఫూర్తిదాయకమని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. మహాత్మా బసవేశ్వర 892 జయంతిని పురస్కరించుకొని బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో బసవేశ్వర చిత్రపటానికి కలెక్టర్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ మహాత్మా బసవేశ్వరుడు సమసమాజ స్థాపన కోసం పోరాటం చేశారని, కులవ్యవస్థ నిర్మూలనకు ఆయన చేసిన కృషిసమాజం మరువలేనిదని తెలిపారు. లింగ వివక్షతను సమూలంగా వ్యతి రేకించిన అభ్యుదయ వాది బసవేశ్వరుడని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి పుష్ప లత, డిఆర్డీఓ కౌసల్యాదేవి, తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వకపోవడం సిగ్గుచేటు

- జర్నలిస్టులకు వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి
- బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్






**వేద న్యూస్, వరంగల్ జిల్లా :**

తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో ముందుండి పోరాడిన జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వకపోవడం సిగ్గుచేటు అని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ అన్నారు. భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ఆధ్వర్యంలో జిల్లా అధికార ప్రతినిధి ఆడేపు వెంకటేష్ అధ్యక్షతన బుధవారం ఏకశిలా పార్క్ బాలసముద్రం వద్ద వరంగల్ జర్నలిస్టుల డబుల్ బెడ్ రూమ్ కొరకై మహాధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ కేటాయించినా ఇండ్లును కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఇన్ని రోజులు కావస్తున్న జర్నలిస్టులకు నీడ లేకపోయిందని విమర్శించారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్యగా జరిగే సమాచారాన్ని తెలియపర్చే వారు జర్నలిస్టులు వారికి పేపర్ సంస్థ నుండి చాలీచాలని వేతనాలతో కుటుంబంతో జీవనాన్ని గడుపుతున్నారు. ఇంటి అద్దె కట్టలేక నాన్న అవస్థలు పడుతూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. అప్పుడున్న రాజకీయ పరిణామాలు ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోకపోవడం వలన లబ్ధిదారులను ఎంపిక చేయడంలో పూర్తిగా విఫలమయ్యారు. ప్రభుత్వాలు ఏవి ఉన్నా జర్నలిస్టులను వాడుకోవడం ప్రభుత్వం పోయాక మళ్ళీ వచ్చిన ప్రభుత్వం అదే తరహా జర్నలిస్టులను వాడుకుంటూ గత ప్రభుత్వాల మాదిరిగానే చేస్తూ ఉండడం అనవాయితిగా మారింది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 18 నెలలు గడుస్తున్న గత ప్రభుత్వం చేసిన తప్పులనే ఈ ప్రభుత్వం చేస్తోంది. ఇప్పడి లబ్ధిదారులకు ఇండ్లు ఇయ్యక పోవడం వలన శిథిలావస్థకు చేరుతుతున్నాయి. అసాంఘిక కర్యకలాపాలకు అడ్డాగా మారి జూదలకి, వ్యభిచారులకు ఆశ్రయం ఇస్తూ, తలుపులు, కిటికీలు, కరెంటు వైర్లు,నీటి పైపు లైను, ట్యాంకులు అన్ని ధ్వంసం చేశారు. తూర్పులో శాసనసభ్యులుగా ఉన్న మంత్రి కొండా సురేఖ ఎన్నోసార్లు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పర్యటించినప్పటికీ జర్నలిస్టులపై అనుకూల భావన లేనట్లు కనిపిస్తుంది. అదే నిజమైతే గత ప్రభుత్వంలో భూమి కేటాయింపు నిధుల కేటాయింపు శంకుస్థాపన ప్రారంభోత్సవం ఏ రకంగా చేశారు దీనిని ప్రభుత్వాలు దేనికోసం నిర్మించాయి. సదరు పాలకులు గమనించాలి. ప్రభుత్వాలు మారినప్పుడల్లా వారికి అనుకూలమైన నిర్ణయాలు తీసుకోవడం సబబేనా అంటూ వరంగల్ తూర్పులో వర్కింగ్ జర్నలిస్టులు నిరాహార దీక్షలు చేపట్టారు. సమస్య శాంతియుతంగా పరిష్కారం కాకపోతే నగర నడిబొడ్డున తీవ్రస్థాయిలో ఉద్యమిస్తామన్నారు తెలిపారు. ఇప్పటికైనా ప్రజాపాలన ప్రభుత్వం స్పందించి తూర్పు వర్కింగ్ జర్నలిస్టులకు త్వరగా కేటాయించాలని కోరారు.

12 ఏప్రిల్, 2021 రోజున వరంగల్ తూర్పు జర్నలిస్టుల కోసం డబల్ బెడ్రూంలు భూమి పూజ చేసిన అప్పటి మంత్రివర్యులు కేటీఆర్.

రెండు ఏండ్లలో రూ.12 కోట్లు ఖర్చు పెట్టి, మొత్తం మూడు ఎకరాల భూమిలో, రెండు ఎకరాల్లో మొత్తం 9 బ్లాకులు కలిపి 200 డబల్ బెడ్ రూమ్ ల నిర్మాణం పూర్తి చేసిన అప్పటి తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్, తేదీ 17 జూన్, 2023 నాడు నిర్మాణం పూర్తి చేసిన డబల్ బెడ్ రూంలు, అట్టహాసంగా ప్రారంభం చేసి, ఆరుగురు జర్నలిస్టులకు గృహ ప్రవేశం, జర్నలిస్ట్‌ల కాలనీ, జర్నలిస్టుల కొరకు అని పేర్కొన్న అప్పటి ప్రభుత్వం. రెండు ఏండ్లుగా నిరుపయోగంగా ఉండటం వలన చాలా వరకు కిటికీలు, ఎలెక్ట్రిక్ పరికరాలు, డోర్‌లు, పైపులు ధ్వంసం అయ్యాయి. వాటర్ ఇంటెక్స్ ట్యాంక్‌లు

మిగతా 4వ పేజీలో..



# ప్రజల్లో పోలీసుల పట్ల నమ్మకాన్ని పెంచండి

- సీపీ సన్ ప్రీత్ సింగ్

**వేద న్యూస్ కాజీపేట :**

పోలీసుల గౌరవ మర్యాదలు పెంపోందించే విధంగా నిజాయితీగా పోలీస్ అధికారులు పనిచేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం తొలిసారి మడికొండ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఉదయం పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన పోలీస్ కమిషనర్ ముందుగా స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం స్టేషన్‌లో ఏర్పాటును, కంట్రోల్ రూంలోని సిసి కెమెరాల పనితీరు, స్టేషన్‌లోని వివిధ రికార్డు గదులను పోలీస్ కమిషనర్ పరిశీలించారు. అనంతరం స్టేషన్‌లోని పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు, స్టేషన్‌లో పనీ తీరు, స్టేషన్ పరిధిలో ఏలాంటి నేరాలు నమోదవుతున్నాయి, ఎంత మంది రౌడీ షీటర్లు ఉన్నారు, రోజు ప్రమాదాల సంఖ్య, పోలీస్ స్టేషన్ పరిధి, స్టేషన్ సిబ్బంది మొదల్కైన వివరాలను ఇన్స్‌స్పెక్టర్ పుల్యాల కిషన్‌ను పోలీస్ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీసుల పట్ల ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా నిజాయితీ

మిగతా 4వ పేజీలో..

# కూరగాయల మార్కెట్లో గోశాల ప్రారంభం

**వేద న్యూస్, కాజీపేట :**

బిజెపి పార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్, వెంకటలక్ష్మి కూరగాయల మార్కెట్ గౌరవ అధ్యక్షులు నార్లగిరి రామలింగం ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 7 గంటలకు కాజీపేట నందు శ్రీ వెంకటలక్ష్మి కూరగాయల మార్కెట్‌లో గోవర్ధనగిరి గోశాలను ముఖ్యఅతిథిగా సిద్ధ యోగి స్వామి శ్రీ చైతన్య ఆనంద మహారాజ్ జీ విచ్చేసి గోశాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్య క్షుడు సంతోష్ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా చైతన్య ఆనంద స్వామీజీ మాట్లాడుతూ గో సంరక్షణ దేశం సంరక్షకు మూలమని పేర్కొన్నారు. భారతదేశం నుంచి బంగ్లాదేశ్ పాకిస్తాన్ నుండి వివిధ విధేశాలకు గో మాంసాన్ని ఎగుమతి చేస్తూ కోట్లాది రూపాలను అర్జిస్తూ.. దేశంలో తీవ్రవాదం ప్రేరేపిస్తూ దేశభద్రతకి, ప్రజల మానప్రాణాలకు, మతం పేరు పై, ప్రేరేపింపచేస్తున్నారన్నారు. ఈ విషయాలను ఖండించవలసిందిగా దేశ ప్రజలందరినీ,

మిగతా 4వ పేజీలో..



## పదో తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినిలు







**వేద న్యూస్, శాయంపేట:**

బుధవారం వెలువడిన పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో మండల టాపర్ నిలిచిన జిల్లా ప్రజా పరిషత్ బాలికల పాఠశాల విద్యార్థినిలు . మండల టాపర్ గా ఎన్ .అక్షయ 549/600, మండల రెండో టాపర్ గా డి. సాయి శ్రీ 546/600, మండల నాలుగో టాపర్ గా ఎండి. అమ్రిన్ 527/600. లు ఉత్తీర్ణత సాధించారు. వీరిని ప్రిన్సిపల్ శ్రీలత అభినందించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో 16 మంది విద్యార్థులు ఎస్ ఎస్ సి పరీక్షలో హాజరుగా అందులో 15 మంది విద్యార్థులు పాసయ్యారు. 94శాతం ఉత్తీర్ణత సాధించారని చెప్పారు. ఈసారి జీపీఏ విధానాన్ని తొలగించి సబ్జెక్టుల వారిగా మార్కులు, గ్రేడ్లు ఇచ్చారని అన్నారు. కనీస మార్కులు వస్తే పాస్ అని లేదంటే ఫెయిల్ అని మార్కుల మెమో పై నమోదు చేస్తారు అన్నారు.

## బాల బాలికలకు ఉచిత కూంగ్ ఫూ శిక్షణ

**వేద న్యూస్, మడికొండ :**



మడికొండ గ్రామంలోని మండల ప్రజా పరిషత్ పాఠశాల(హై స్కూల్) నందు మడికొండలోని బాలబాలికలకు డ్రంకెన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమి ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ షావలిన్ కూంగ్ ఫూ వారు ఉచిత సమ్మర్ కోచింగ్ క్యాంప్ ను ప్రారంభించారు. ఈ వేసవికాలంలో ప్రతిరోజు ఉదయం 6 నుండి 7 గంటల వరకు శిక్షణ ఇస్తున్నామని, మడికొండకు చెందిన బాల బాలికలందరూ ఈ ఉచిత కూంగ్ ఫూ శిక్షణ శిబిరాన్ని వినియోగించుకోగలరు అని మాస్టర్ కొలిపాక కృష్ణ (కిషు) తెలిపారు. అమ్మాయిల ఆత్మ రక్షణకు కూంగ్ ఫూ శిక్షణ ఒక మంచి రక్షణగా నిలుస్తుందన్నారు. నేటి ప్రపంచంలో ఏదో ఒకచోట అమ్మాయిలపై దాడులు, అత్యాచారాలు, వేధింపులు, హత్యలు జరుగుతున్నాయనీ, వీటిని ఎదుర్కోవాలంటే ప్రతి ఒక్క విద్యార్థిని, యువతులు, మహిళలు కూంగ్ ఫూ నేర్చుకోవాలని సూచించారు. ఇతర సమాచారం కోసం 9989150328 గల ఫోన్ నెంబరును సంప్రదించాలని కొలిపాక కృష్ణ కోరారు.

## ఉపాధి హామీ
# సిబ్బంది పెన్ డౌన్



**వేద న్యూస్,మిర్యాలగూడ ప్రతినిధి :**

దామచర్ల మండల పరిధిలోని ఉపాధి హామీ సిబ్బంది పెన్డౌన్ చేస్తున్నట్లుగా దామచర్ల ఎంపిడిఓ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.తాము గత నాలుగు నెలలుగా వేతనాలు ఇవ్వనందున, తమ కుటుంబాలను గడపడమే చాలా ఇబ్బందిగా ఉందని,వేతనాలు ఇవ్వకపోవడం వల్ల కుటుంబ భారం కష్టమవుతుందని అందుకు పెన్ డౌన్ చేస్తున్నట్లుగా ఉపాధి హామీ సిబ్బంది దామరచర్ల ఎంపిడిఓ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏపీఓ లు,ఈసి లు,టిఏలు,ఎఫ్ఎలు ఉన్నారు,వారు మాట్లాడుతూ ఈనెల 30వ తేదీ బుధవారం నుండి పెన్ డౌన్ చేస్తున్నట్లుగా తెలిపారు.తమ యొక్క కష్టాలను గమనించి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తమ యొక్క జీతభత్యాలు వెంటనే చెల్లించాలని కోరారు.

## పదవ తరగతి ఫలితాలలో
# జయ స్కూల్ విద్యార్థుల విజయకేతనం

**వేద న్యూస్, సూర్యాపేట ప్రతినిధి:**



పది 2025 ఫలితాలలో జయ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను సాధించారు. 587 మార్కులు సాధించిన ఐదుగురు విద్యార్థులు, 580 పైన 15 మంది విద్యార్థులు, 570 పైన 52 మంది విద్యార్థులు, 560 పైన 106 మంది విద్యార్థులు,550 పైన 154 మంది విద్యార్థులు సాధించారని జయ స్కూల్ కరస్పాండెంట్ జయ వేణుగోపాల్, డైరెక్టర్ లు బింగి జ్యోతి, జెల్లా పద్మలు తెలిపారు. జయ స్కూల్ నుండి 580 పైన మార్కులు సాధించిన విద్యార్థులు వి. హాసిని 587, కె.శ్రేష్ట 587, యం. అనన్య 587, యం. శ్రీదేవి 587, కె. శరణ్య 586, లోకేష్ 585, సాయి చర్విత 584, శ్రీజ 584, చాణక్య 583, హర్షవర్ధని 583, రేవంత్ రెడ్డి 580, మన్విత 580, ప్రగతి 580, వేద 580 మార్కులు సాధించారు. ప్రతిభను కనపరచిన విద్యార్థిని విద్యార్థులకు, కృషి చేసిన అధ్యాపక బృందాన్ని, సహకారం అందించిన తల్లిదండ్రులను పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్, డైరెక్టర్ లు బింగి జ్యోతి, జెల్లా పద్మలు అభినందించారు.

## వైభవంగా భూ లీల
## వరదరాజస్వామి బ్రహ్మోత్సవాలు

**వేద న్యూస్, రంగారెడ్డి ప్రతినిధి :**

కొలిచే వారికి కొంగుబంగారంగా పేరుగాంచిన శ్రీ భూనీలా సమేత వరదరాజస్వామి దేవాలయ జీర్ణోదరణ బ్రహ్మోత్సవాలు బుధవారం నుండి అంగరంగ వైభవంగా ప్రారంభం అయ్యాయని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు డాక్టర్ నల్లదిగా శ్రీనివాసాచార్యులు తెలిపారు. ఉమ్మడి మెదక్ జిల్లా జగదేవపూర్ మండల్ వరదరాజపురంలో శ్రీ భూనీలా సమేత కంచి వరదరాజస్వామి శ్రీమత్ పరమహంస పరివ్రాజకా శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జియర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బుధవారం నాడు అంగరంగ వైభవంగా ప్రారంభమైన కార్యక్రమంలో తెలంగాణ కంచి వరదరాజ స్వామి వారి దేవస్థానం వరదరాజపురానికి భగవత్ బంధువులు సమర్పించిన రాగి, ఇత్తడి, గొడుగులు, చామరాలు, మీడియాకు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ గోపాలకృష్ణ మాలతి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు అవుతున్నారు.

## అమరానాథ్ సూపర్
# స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవం

**వేద న్యూస్, సూర్యాపేట ప్రతినిధి:**



నాణ్యమైన వైద్య సేవలు అందించి ప్రజల నమ్మకాన్ని పొందాలని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, తెలంగాణ వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు, సూర్యాపేట డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్డులో తెలంగాణ తల్లి విగ్రహం సమీపంలో అమర్ నాథ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను వారు ప్రారంభించి మాట్లాడారు. పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అతి తక్కువ ఫీజుతో అందించాలని సూచించారు.అత్యాధునిక వసతులతో ఏర్పాటు చేసిన ఈ హాస్పిటల్ నందు అందించే వైద్య సేవలను సూర్యాపేట పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.అనంతరం డాక్టర్ అనంతుల అనూష మాట్లాడుతూ తమ హాస్పిటల్ నందు అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. అనుభజ్ఞులైన డాక్టర్లచే అత్యాధునిక వైద్య సౌకర్యాలతో అమర్ నాథ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను ప్రారంభించినట్లు తెలిపారు.అనంతరం హాస్పటల్ యాజమాన్యం ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, హాస్పటల్ మేనేజ్మెంట్ డాక్టర్ అనంతుల అనూష, డాక్టర్ జీవన్, జితేందర్ రెడ్డి, సుజాత తదితరులు పాల్గొన్నారు.


## తెలుగు సబ్జెట్‌లో
# ప్రథమ స్థానం



**వేద న్యూస్,మిర్యాలగూడ ప్రతినిధి :**

ఇంగ్లీష్ మీడియానికి పోటీగా తెలుగు మీడియం విద్యార్థులు కూడా మంచి ఉత్తీర్ణత సాధించారు మిర్యాలగూడ మండల విద్యార్థిని విద్యార్థులు. మిర్యాలగూడ మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జప్తివీరప్ప గూడెం విద్యార్థి ధనావత్ శ్రీరామ్ తెలుగు మాధ్యమంలో600 మార్కులకు గాను 525 మార్కులతో మిర్యాలగూడ మండల స్థాయిలో మొదటి స్థానం,ధనావత్ సాత్విక్ 503 మార్కులతో మండల స్థాయి ద్వితీయ స్థానం సాధించినట్లు పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు పెద్దిరెడ్డి శిరీష,సీనియర్ ఉపాధ్యాయులు గుడిపాటి కోటయ్యలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు నిరంతరం శ్రమ విద్యార్థుల కృషి ఫలితంగా మండల స్థాయిలో మొదటి స్థానం సాధించడం జరిగిందని అన్నారు. భవిష్యత్తులో కూడా మా విద్యార్థులు మంచి స్థానాలు సాధించడానికి ఉపాధ్యాయ వర్గం కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దామో దర్ రెడ్డి,జగదీశ్వర్ రెడ్డి, మాధవి,శ్రీనివాస్ రెడ్డి, జలరామ్, చంద్రకళ,సీతారాములు,రవి తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ కార్మికుల
# దినోత్సవ శుభాకాంక్షలు



**వేద న్యూస్, యాదాద్రి ప్రత్యేక ప్రతినిధి:**

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం పురస్కరించుకుని కార్మికులందరికి మహిళా శ్రామికురాలు,కవయిత్రి మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంజుల పత్తిపాటి అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తీర్చుకోలేని చిన్ని చిన్ని ఆశలు అందనంత దూరంలో నింగిలో మెరిసే నక్షత్రాల్లా ఉరిసస్తూంటే తాను మాత్రం సుఖ సంతోషాలను మరచి రక్త మాంసాలను కరిగిస్తూ తన అనుకునే వారికోసం ప్రతి క్షణం శ్రమించే శ్రామికురాలు మగువ అని అన్నారు.

ఆటవిడుపే ఆదివారం అందరికీ మగువకు తప్ప. అక్షయ పాత్ర వలె అన్ని సమకూరుస్తు అందరిని నిద్రపుచ్చి అలుపెరుగక ఉషోదయం కాక మునుపే లేచి సూర్యుడి తో పోటీపడి శ్రమించే శ్రామికురాలు మగువ అని అన్నారు.

కనులు తెరిచిన క్షణం నుండి చివరి దుప్పటి కప్పుకునే వరకు చెదరని చిరునవ్వుతో నిరంతరం శ్రమించే శ్రామికురాలు మగువ మాత్రమే అని, కార్మికులు పిడికిలి ఒకటైన రోజులా అవనిలా బాధ్యతలు మోసే మగువలకు కూడా చారిత్రాత్మక చైతన్యం రోజు రావాలనికోరుకుంటు కార్మికులందరికి అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలుతెలిపారు.

## నవ దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే ,ఎమ్మెల్సీ

**వేద న్యూస్, నల్లగొండ ప్రత్యేక ప్రతినిధి :**



వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామానికి చెందిన తాళ్ళ సురేష్ కూతురు వివాహ వేడుకలు మిర్యాలగూడ పట్టణంలోనే ఎస్వి గార్డెన్ ఫంక్షన్ హాల్ నందు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ముఖ్య అతిథులుగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి,ఎమ్మెల్సీ శంకర్ నాయక్ పాల్గొని నవ దంపతులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కళ్యాణం కమనీయంగా జరిగిందని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు శ్రీ రామలింగేశ్వర దేవాలయ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు, ఐఎన్టియుసి రాష్ట్ర కార్యదర్శి బంటు చోక్కయ్య గౌడ్,అమనగల్లు తాజా మాజీ సర్పంచ్ వల్లంపట్ల ప్రవీణ్, మాజీ ఉప సర్పంచ్ కోల సైదులు, పిల్లల సందీప్,మేక మాణిక్యం, వీరేందర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మెరుగు అనిల్ కుమార్, పెరుమాళ్ళ రమేష్, జోజి,కొల మల్లయ్య , కోల మిన్నయ్య, జయరాజు,శాలెంరాజు, యర్కచర్ల కరుణాకర్,యాకోబు,సురేష్,మెరుగు తనీష్ కుమార్,కాంగ్రెసు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మేడే ను విజయవంతం చేయాలి

**వేద న్యూస్,దామరచర్ల**

భూమికోసం,భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం సిపిఐ పార్టీ పేదల పక్షాన పోరాడిందని, వెట్టిచాకిరిని విముక్తి చేసేందుకు ఎనిమిది గంటల పని దినం కోసం నాడు పేదల పక్షాన పోరాడి 8 గంటల పని దినాన్ని సాధించడం జరిగిందని సిపిఐ కార్యదర్శి లింగ నాయక్ సహయ కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ అన్నారు.బుధవారం జరిగే మేడే కార్యక్రమాన్ని ఉద్దేశించి దామరచర్ల మండల కేంద్రంలో సహాయ కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో సిపిఐ మండల కార్యదర్శి లింగానాయక్ పాల్గొని కార్మికులకు పిలుపునిచ్చారు.మండల వ్యాప్తంగా అనేక రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు దామరచర్ల మండల కేంద్రంలో జరగబోయే మేడే కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధిక సంఖ్యలో తరలిరావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో దర్శనం వినయ్, వెంకన్న,సదా నాయక్,దాసునాయక్ తదితరులు ఉన్నారు.

# భూ సమస్యల శాశ్వత పరిష్కారానికే భూ భారతి చట్టం

**వేద న్యూస్, నెక్కొండ :**




రాష్ట్రంలో భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన చట్టం భూభారతియని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు. వరంగల్ జిల్లా నెక్కొండ, నర్సంపేట, నల్లబెల్లి మండల కేంద్రాల్లోని రైతు వేదికలలో బుధవారం రైతులు, ప్రజలకు నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సు లో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూభారతి– నూతన ఆర్వోఆర్ చట్టానికి సంబంధించిన అంశాలు, మార్గదర్శకాలపై వీడియో సందేశాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ భూ సమస్యలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలన్న లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని అన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన భూభారతి చట్టం ప్రయోజనాలు సామాన్య ప్రజలకు చేరినప్పుడే దానికి సార్ధకత ఏర్పడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరికీ మంచి జరగాలనే సదుద్దేశంతో భూభారతి పోర్టల్‌ను తీసుకొచ్చామని తెలిపారు. రైతులు, ప్రజల అభిప్రాయాలను తీసుకునే భూ భారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు.

రాష్ట్రంలోని 4 మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ చట్టం అమలు చేస్తున్నారని, తదుపరి భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. రైతులు, ప్రజలు భూ సమస్యలు పరిష్కరించేందుకు ఈ చట్టం తీసుకువచ్చిందన్నారు. ఈ చట్టం ద్వారా సమస్యలు ఒక్క పైసా ఖర్చు లేకుండా నిజమైన రైతులకు, ప్రజలకు భూహక్కులు లభిస్తాయన్నారు. భూభారతి చట్టం వల్ల రైతులకు, పేదలకు ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. ఎంతోమంది మేధావులు, అధికారులు భూభారతి చట్టానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు. ఈ చట్టం ద్వారా ఏవైనా న్యాయపరమైన సమస్యలు తలెత్తినప్పుడు కమిషన్ ఏర్పాటు చేస్తారని, తద్వారా వాటి పరిష్కారానికి చర్యలు చేపడతారని అన్నారు. భూ భారతి చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడంతోపాటు, పకడ్బందీగా అమలు చేయాలన్న లక్ష్యంతో జిల్లాలోని అన్ని మండలాల్లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహించినట్లు తెలిపారు. రైతులు, ప్రజల మేలు కోసం ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. దీనిని సద్వినియోగం చేసుకొని భూ సమస్యలు పరిష్కరించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ప్రజల కోసం, ప్రత్యేకించి రైతులకు వారి భూముల పై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని రూపొందించిందని తెలిపారు. భూ భారతి చట్టం ద్వారా రైతులు తమ భూముల సమస్యలు సులువుగా పరిష్కరించుకోవచ్చన్నారు. భూ భారతి చట్టంపై రైతులకు ఉన్న సందేహాలను నివృత్తి చేయడానికే అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంబేద్కర్ జయంతి రోజున భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం– 2025 ను ప్రారంభించిందని, ఈ చట్టంలోని అంశాల ద్వారా రైతు భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, ఈ చట్టంపై ప్రతి రైతు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ముఖ్యంగా భూభారతిలో అప్పిలు వ్యవస్థ చాలా కీలకమని తెలిపారు.

ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే భూభారతిలో మూడంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని కలెక్టర్ అన్నారు. తహసిల్దార్ జారీ చేసిన ఉత్తర్వులపై రైతుకు న్యాయం జరగకపోతే రాజస్వ మండల అధికారి, సబ్ కలెక్టర్ కు అప్పీలు చేసుకోవచ్చని, అక్కడ న్యాయం జరగకపోతే కలెక్టర్ ద్వారా న్యాయం పొందవచ్చని తెలిపారు. భూమి కొనుగోలు, పాలు పంపకం, వారసత్వ భూమి మార్పిడిలో సర్వేయర్ రూపొందించిన కమతం నక్షను జతపరచడం వల్ల భవిష్యత్తులో భూ వివాదాలకు తావు లేకుండా చర్యలు తీసుకోవచ్చని తెలిపారు. వారసత్వ భూముల విరాసత్ సమయంలో సంబంధిత కుటుంబ సభ్యులందరికీ నోటీసులు జారీ వ్యవస్థ ఉందని, గత ధరణి చట్టంలో ఈ అవకాశాలు లేకపోవడం వల్ల అనేక వివాదాలు తలెత్తాయని అన్నారు.

ప్రతి కమతానికి భూధార్ కార్డును కేటాయించి దీనిలో హద్దులతో కూడిన మ్యాప్ పొందుపరచనున్నట్లు చెప్పారు.

ఈ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, ఆర్ఓఆర్ కరెక్షన్, నాలా, అప్పీల్, భూముల వివరాలు, భూముల మార్కెట్ విలువ, నిషేధిత భూములు, ఈ చలాన్ అప్లికేషన్ స్టేటస్, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ వివరాలు, ప్రత్యేక మాడ్యూల్స్, సెక్షన్స్ గురించి కలెక్టర్ కూలంకషంగా వివరించారు. త్వరలో జిల్లాకు ఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేసి, పరిశీలించిన పిదప జిల్లాలోని అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి అక్కడికక్కడే సమస్యలు పరిష్కారం చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన చట్టం, తమ భూ సమస్యల గురించి ఆయా గ్రామాల రైతులు, ప్రజలు అభిప్రాయాలను వెల్లడించారు. సదస్సులలో రైతులు, ప్రజల భూ సమస్యలకు సంబంధించిన సందేహాలను రెవిన్యూ అధికారులు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా, జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి గోవింద రాజన్, వ్యవసాయ సహాయ సంచాలకులు దామోదర్ రెడ్డి, ఆర్డీఓ ఉమారాణి, తహసీల్దార్ లు ఎంపిడివో లు , పిఏసీఎస్ చైర్మన్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# కార్యసాధకుడు కుమార్

- ప్రజాసేవలో ముందుకు సాగుతున్న 'పైడి'
- పనిచేసే నాయకుడిగా ఈదునూరికి పేరు
- కార్యకర్తగా కాంగ్రెస్ కార్యక్రమాలు చేపడుతూ.. పార్టీ బలోపేతానికి కృషి

**వేద న్యూస్, వీణవంక:**

ప్రజాక్షేమమే ధ్యేయంగా .. సేవనే ప్రాధాన్యతగా భావిస్తూ.. తన శక్తి మేరకు పార్టీ బలోపేతానికి కృషి చేస్తూనే.. అభివృద్ధి విషయమై తనదైన అడుగులు వేస్తూ ముందుకు సాగుతున్నారు ఈదునూరి పైడి కుమార్. వీణవంక మండల పరిధిలోని కొండపాక గ్రామానికి చెందిన విద్యావంతుడైన కుమార్ 'పనిమంతుడు'గా పేరు సంపాదించాడు. ప్రజాసేవలో తాను ముందుండి పనులను చేయించే కార్యకర్తగా ఉంటానని పేర్కొంటుండటం విశేషం. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడిగానే కాక సాధారణ పౌరుడిగా సమస్యల పట్ల అవగాహన కలిగి ఉండి.. పరిష్కారానికి తన వంతుగా అందరికంటే ముందే స్పందించి.. పనులు పూర్తి చేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారు. కాంగ్రెస్ వాది పైడి కుమార్ కొండపాక గ్రామ పరిధిలో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంలో తన వంతు పాత్ర పోషించిన కుమార్.. కార్యకర్త నుంచి ఆ పార్టీ సీనియర్ నాయకుడిగా ఎదిగా పార్టీకి విశేష సేవలందిస్తున్నా వర్గాలకు న్యాయం జరుగుతుందనే సిద్ధాంతాన్ని నమ్మి.. ఆ సిద్ధాంతానికి కంకణబద్ధులై కరుడు గట్టిన కాంగ్రెస్ వాదిగా నిత్యం పార్టీ కోసం పని చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ విధానాల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. కొండపాక గ్రామంలో తాగునీటికి సంబంధించిన 'మిషన్ భగీరథ' పనులను దగ్గరుండి చేయించి.. గ్రామస్తుల దాహార్తి తీర్చడంలో తన వంతు పాత్రను సమర్థవంతంగా పోషించారు. ప్రతి గురువారం



కొండపాక గ్రామంలో జరిగే అంగడికి కావాల్సిన ఏర్పాట్లు చేయడంలోనూ పైడి కుమార్ ముందున్నారు. గ్రామంలోని ప్రభుత్వ ఆస్పత్రి, సర్కారీ స్కూల్లో మౌలిక వసతుల విషయమై కుమార్ దృష్టి సారించారు. గ్రామ నాయకులు, యువకులతో కలిసి కొండపాక నుంచి పాతుపల్లికి వెళ్లేందుకు వాగు నుంచి ఏర్పాటు చేయడంలోనూ ఈదునూరి పైడి కుమార్ కలిసి ముందుకుసాగుతున్నారు. విషయ పరిజ్ఞానంతో పాటు సేవాదృక్పథం కలిగిన కుమార్.. భవిష్యత్తులో నాయకుడిగా గ్రామ ప్రజలకు మరిన్ని సేవలందించే దిశగా అడుగులు వేయాలని ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు ఆకాంక్షిస్తున్నారు. గ్రామాలు దేశానికి పట్టుగొమ్మలు కాగా, గ్రామీణ భారత వ్యవస్థ పటిష్టపరిచేలా కాంగ్రెస్ కార్యాచరణ ఉంటుందని, అందులో భాగంగా పని చేసే నాయకులకు రాబోయే స్థానిక ఎన్నికల్లో అవకాశాలు ఇవ్వాలని ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు, లీడర్లు కోరుతున్నారు.





# బొత్తలపాలెం మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

**వేద న్యూస్,దామరచర్ల :**

రాష్ట్ర ప్రభుత్వం బుధవారం నాడు విడుదల చేసినటువంటి పదవ తరగతి పరీక్షా ఫలితాలలో దామరచర్ల మండల పరిధిలోని బోత్తలపాలెంలో గల మోడల్ స్కూల్ విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించారని పాఠశాల ప్రిన్సిపల్ పోతురాజు నరహరి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన జాల విష్ణు 507, జాల విశాల్ 505,రమావత్ సిద్దు 499,యర్రమద సిరి దివిజ 499 మార్కులు సాధించారని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించడానికి పటిష్టమైన ప్రణాళిక,తల్లిదండ్రుల సహకారం ప్రత్యేకంగా పదవ తరగతి విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉదయం,సాయంత్రం స్టడీ అవర్స్ లలో కల్పించిన అల్పాహారం విద్యార్థుల శ్రమకు తోడ్పాటుతో మంచి ఫలితాలు వచ్చాయని సంతోషం వ్యక్తం చేశారు. తమ ఉపాధ్యాయుల బృందం యొక్క సమిష్టి కృషితో ఫలితాలు మెరుగ్గా సాధించామని వారిని అభినందించారు.



## పది ఫలితాల్లో సిటీ టాలెంట్

# స్కూల్ విద్యార్థుల ప్రతిభ




**– 600కు 595 మార్కులు సాధించిన ఎస్.సాయిసృజన**

**వేద న్యూస్, సూర్యాపేట ప్రతినిధి:**

బుధవారం వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో తమ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమైన మార్కులను సాధించినట్లు జిల్లా కేంద్రంలోని సిటీ టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ ఆర్.ప్రకాష్ రెడ్డి, ప్రిన్సిపాల్ టి.మురళీధర్ తెలిపారు. పదవ తరగతి పరీక్ష ఫలితాలు వెలువడిన సందర్భంగా ఆ పాఠశాల విద్యార్థులు సాధించిన మార్కుల వివరాలను వారు వెల్లడించారు. ఎస్.సాయి సృజన 600 మార్కులకు గాను 595 మార్కులను సాధించి జిల్లాస్థాయిలో మొదటి స్థానం, రాష్ట్రస్థాయిలో రెండవ స్థానం సాధించినట్లు తెలిపారు. బి.ప్రణవి 588 మార్కులు, జి.శ్రీజ 583, పి.హర్షిత 581, వై.ప్రజ్ఞా రెడ్డి 579, ఎస్.సాయిగోకుల్ 577, వై.శిశిర 577, ఎస్ సుదీపారెడ్డి 577, బి.కశ్యప్ రామ్ 575, ఎం సాయి రిష్విక్ 573, జి నితీశా వర్ధిని 571 మార్కులను సాధించినట్లు తెలిపారు. అత్యుత్తమ మార్కులను సాధించిన విద్యార్థులను,ఈ ఫలితాల సాధనకు కృషిచేసిన ఉపాధ్యాయులను అభినందించారు. తమకు సహకరిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు.

## మధ్యతరగతి కుటుంబంలో

# ఆణిముత్యం



వేద న్యూస్,మిర్యాలగూడ ప్రతినిధి :

ఒక సామాన్య మధ్య తరగతి కుటుంబంలో చదువుల తల్లి వికసించింది. సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం డెక్కన్ సిమెంట్ లిమిటెడ్ కంపెనీ హై స్కూల్ నందు ఉబ్బపల్లి సౌమ్య ఈ ఘనత సాధించింది. తండ్రి ఉబ్బపల్లి కిరణ్ ఒక సామాన్య ఫోటోగ్రాఫర్ కాగా తండ్రి కష్టానికి తగ్గట్లుగా కూతురు ఎంతో శ్రమకు వచ్చి తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో స్కూల్ ప్రారంభించిన మొదటి మూడు నెలలు స్కూలుకు ఆర్థిక పరిస్థితుల కారణంగా హాజరు కాలేదు. మిగతా స్కూలు పని దినాలలో శ్రద్ధగా తరగతికి హాజరై ఎంతో కష్టపడి చదివి పాఠశాలలో మూడో ర్యాంకు సాధించింది. గణితంలో 96 మార్కులు సాధించి స్కూల్ ప్రథమ స్థానంలో నిలిచింది. పది పరీక్ష ఫలితాలలో 600 మార్కులకు గాను 538 మార్కులు సాధించి స్కూలు తృతీయ ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా వారి తల్లిదండ్రులు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

వేద న్యూస్

గురువారం మే 1, 2025

# అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

- హుజూరాబాద్ ఆర్డీవోకు మాజీ జెడ్పీటీసీ శ్యామ్ వినతి

**వేద న్యూస్, జమ్మికుంట:**

రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో అసలైన నిరుపేద కుటుంబాలను గుర్తించి వారికి ఇండ్లు కేటాయించాలని జమ్మికుంట మాజీ జెడ్పీటీసీ డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ కోరారు. ఈ మేరకు బుధవారం ఆయన హుజురాబాద్ ఆర్డీవోకు రమేశ్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా శ్యామ్ మాట్లాడుతూ.. హుజురాబాద్ నియోజకవర్గంలో వివిధ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల కోసం ప్రభుత్వం సర్వే నిర్వహించి నిరుపేదల కుటుంబాలకు ఇండ్లను కేటాయించాలని కోరారు. గత ప్రభుత్వం నిర్మించిన 'డబుల్' ఇండ్లు హుజురాబాద్ నియోజకవర్గం లో నిర్మించినప్పటికీ వాటి పంపిణీ జరగలేదని వెల్లడించారు. వెంటనే వాటిని అర్హులైన నిరుపేదలకు కేటాయించాలని అభ్యర్థించారు. ఇందిరమ్మ ఇండ్లలో ఎలాంటి అవక తవకలు జరగకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వ అధికారులదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీజేపీ నేతలు యాంశని శశిధర్, రాజమౌళి, రాజు పాల్గొన్నారు.



# విద్యాసాగర్ రావుకు ఘన నివాళి

**వేద న్యూస్, రంగారెడ్డి ప్రతినిధి :**

నీళ్లు నిధులు నియామకాల కోసం తుది వరకు తపించిన తెలంగాణ ముద్దుబిడ్డ రామరాజు విద్యాసాగర్ రావు అని తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు అన్నారు. రంగారెడ్డి జిల్లా పరిధిలో జరిగిన రామరాజు విద్యాసాగర్ రావు వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రమణారావు మాట్లాడుతూ, నీళ్ల కోసం నిరంతరం తప్పించి సమైక్యాంధ్ర ప్రభుత్వం నీటిని ఎలా దోపిడీ చేస్తుందో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రజలను చైతన్యపరచిన గొప్ప వ్యక్తి విద్యాసాగర్ రావు అని కొనియాడారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. గత ప్రభుత్వం ఆయన కష్టాన్ని గుర్తించి డిండి ప్రాజెక్టుకి రామరాజు విద్యాసాగర్ రావు పేరు పెట్టారని గుర్తు చేశారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఆ విషయాన్ని గమనంలోకి తీసుకొని ప్రాజెక్టు



పునరుద్ధరణకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవులపల్లి రంగారావు, రాష్ట్ర కోశాధికారి మంత్రి సునీల్, దేవులపల్లి అశోక్ కుమార్, నర్వ రాఘవేంద్ర గూడా జయరాం బ్రాహ్మణ సేవా సమితి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## అక్రమ కార్యకలాపాలకు
# అడ్డాగా రిసార్టులు

**వేద న్యూస్, వరంగల్:**

వరంగల్ జిల్లాలో అనుమతులు లేకుండా నిర్మితమవుతున్న కొన్ని రిసార్ట్స్ చట్టాలను ఉల్లంఘిస్తూ, సమాజాన్ని అపవిత్రం చేసే దిశగా పయనిస్తున్నాయని, అక్రమ కార్యకలాపాలకు అడ్డాగా మారుతున్నాయని కేటీఆర్ సేన వరంగల్ జిల్లా నేతలు ఆరోపించారు. ఈ మేరకు నాయకులు మైనాల నరేశ్, మింటిరెడ్డి అశోక్, చిర్ర సుమన్, వీసం భరత్ రెడ్డి, పిన్నింటి మణిదీప్ రావు బుధవారం ఓ ప్రకటన రిలీజ్ చేశారు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నట్టు పేర్కొన్నారు. ఇటీవల కాలంలో ఈ రిసార్ట్స్ సంఖ్య ఒక్కసారిగా పెరిగి, అధికంగా డబ్బులు వసూలు చేస్తూ, ముడుపుల సహాయంతో అధికార యంత్రాంగాన్ని మాయ చేసి చీకటి బిజినెస్‌లు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. ఈ రిసార్ట్స్ కొన్ని యువతను లక్ష్యంగా చేసుకుని, ముఖ్యంగా కాలేజీ యువతిని, యువకులను ఆకర్షించి మానసికంగా, శారీరకంగా వేటాడుతున్న దారుణ ఘటనలు వెలుగులోకి వస్తున్నాయని వెల్లడించారు. వెంటనే ఈ తరహా రిసార్ట్స్‌పై చట్టబద్ధంగా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం, పోలీస్ శాఖను డిమాండ్ చేశారు.

# శ్రమతోనే ఉత్తమ ఫలితాలు

- జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ రమేశ్
- ఘనంగా సాంస్కృతికోత్సవ వేడుకలు

**వేద న్యూస్, జమ్మికుంట:**


జమ్మికుంటలోని ప్రభుత్వ డిగ్రీ, పీ.జీ కళాశాలలో బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ డా.బి.రమేష్ అధ్యక్షతన ఘనంగా కళాశాల సాంస్కృతికోత్సవ వేడుకలు జరిగాయి. కళాశాల విద్యాసంవత్సరం 2024-25 ముగింపును పురస్కరించుకొని కళాశాల సాంస్కృతికోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టంతో చదివి తమ లక్ష్యాలను సాధించాలన్నారు. ఉన్నత స్థాయికి చేరుకోవాలని చెప్పారు. శ్రమించినప్పుడే ఉత్తమ ఫలితాలను సాధించగలుగుతామని వెల్లడించారు. తృతీయ సంవత్సరం పూర్తి చేసిన విద్యార్థులు వచ్చే సంవత్సరంలో పీ.జి , బీ.ఈడి వంటి ఉన్నత కోర్సులు చదవాలన్నారు. అలాగే అర్హత ఉన్న ఉద్యోగాల కోసం పోటీపడాలని సూచించారు. అనంతరం




విద్యార్థులు తమ ఆట, పాటలతో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో వైస్-ప్రిన్సిపాల్ డా.ఎస్. ఓదెలు కుమార్, డా. రాజేంద్రం, డా. గణేష్, డా.శ్యామల, డా. మాధవి, కిరణ్ కుమార్, ఉమాకిరణ్, రాజకుమార్, మమత, డా. రవి, ఎల్. రవిందర్, శ్రీనివాస్ రెడ్డి, సుష్మ, రవి ప్రకాశ్ రావు, డా. శ్రీనివాష్, కె. శ్రీనివాస్, రమేష్, ప్రశాంత్, సాయికుమార్, శ్రీకాంత్, అరుణ్ రాజ్, అనూష, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ ఉత్పత్తులను నిషేధించాలి

**వేద న్యూస్, రంగారెడ్డి ప్రతినిధి :**



పర్యావరణానికి ముప్పుగా పరిణమించిన ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల వినియోగం రోజురోజుకు పెరిగిపోతుందని వీటి నియంత్రణపై రాష్ట్ర ప్రభుత్వం చేతులెత్తేసింది అని హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ జాతీయ సంయుక్త కార్యదర్శి డా.ఏఎస్ శ్రీనివాస్ విమర్శించారు. బుధవారం నాడు పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేస్తూ ఎక్కడ నిబంధనల ప్రకారం వీటి వినియోగం జరగడంలేదని ప్రభుత్వం చేసిన చట్టం కాగితాలకే పరిమితం అయ్యిందని కూడా చెప్పవచ్చునని, అప్పుడప్పుడు ఈ నిషేధ చట్టాన్ని గుర్తు చేస్తూ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు "నామ్కే వాస్తే"గా తోపుడుబండ్లపై పూలు మిఠాయిలు చిల్లర అంగళ్లు చిన్నచిన్న వ్యాపారులపై కేసులు నమోదు చేస్తుంటారని అన్నారు. వీరిలో కూడా అధికారుల చేతివాటం స్పష్టంగా కనిపిస్తుందని ఉత్పత్తి చేస్తున్న కంపెనీలను వదిలేసి చిన్న వ్యాపారులపై కేసులు నమోదు చేస్తూ ఉండడం వల్ల అధికారులకు వ్యాపారులకు మధ్య వాగ్వివాదాలు జరుగుతూ ఉంటాయని పేర్కొన్నారు. ప్లాస్టిక్ ను ఉత్పత్తి చేసే కంపెనీలపై ఎందుకు చర్యలు తీసుకోలేక పోతున్నారని విషయం బహిరంగ రహస్యంగా మారిందని అన్నారు.

# పైపు లైన్ పనులు పరిశీలించిన షాకీర్

**వేద న్యూస్, కోరుట్ల ప్రతినిధి :**

మెట్ పల్లిపట్టణంలోని వైయస్సార్ అర్బన్ కాలనీలో అమృత్ 2 పథకం కింద కోటి ఐదు లక్షల రూపాయలతో చేపట్టిన మంచినీటి పైపు లైన్ ఏర్పాటు పనులు బుధవారం ప్రారంభం కాగా ఆ పనులను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ షాకీర్ సిద్దికి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా పట్టణంలోని వైయస్సార్ కాలని ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు ఉన్నాయని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఈ కాలానికి త్రాగు నీరు అందించేందుకు పైపులైన్ నిర్మాణం చేపట్టాలని ఎన్నిసార్లు వినతి పత్రం అందజేసిన పట్టించుకోలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత జిల్లా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కు సమస్యను తెలియజేయడంతో ప్రభుత్వం నుండి అమృత్ 2 పథకం కింద ఒక కోటి ఐదు లక్షలు మంజూరు చేయించి పైపు లైన్ ఏర్పాటుకు కృషి చేశాడని అన్నారు. కాలనీవాసుల దాహార్తిని తీర్చేందుకు కృషిచేసిన మంత్రి శ్రీధర్ బాబుకు షాకీర్ సిద్ధికి కృతజ్ఞతలు తెలిపారు.



# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వకపోవడం సిగ్గుచేటు

**మొదటి పేజీ తరువాయి**

మాయమయ్యాయి, అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిన తీరు కనిపిస్తుందని అన్నారు.

### వరంగల్ జర్నలిస్ట్ ఐకాస ప్రధాన డిమాండ్లు

- అర్హులైన జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ లను కేటాయించాలి
- జర్నలిస్టుల హెల్త్ స్కీమ్ పరిమితి రెండు లక్షల నుండి రూ.10 లక్షలకు పెంచాలి.
- అన్ని కార్పొరేట్ ఆస్పత్రులలో జర్నలిస్టుల హెల్త్ స్కీమ్ పనిచేయడంతో పాటు అన్ని వ్యాధులకు వర్తింపజేయాలి.
- వరంగల్ ప్రెస్ క్లబ్ కు స్థలం కేటాయించాలని అలాగే పలు డిమాండ్లతో వరంగల్ జిల్లా రెవెన్యూ అధికారికి భారతీయ జనతా పార్టీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మెమొరండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా మిత్రులు, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్, మాజీ శాసనసభ్యులు మార్తీనేని ధర్మారావు, మాజీ పార్లమెంట్ సభ్యులు అజ్మీర సీతారాం నాయక్, మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు, మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్, మాజీ పూర్వ జిల్లా అధ్యక్షులు చాడ శ్రీనివాసరెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ , గురుమూర్తి శివకుమార్, రత్నం సతీష్ షా, వన్నాల వెంకటరమణ, జిల్లా ప్రధాన కార్యదర్శులు బాకం హరిశంకర్, మల్లాడి తిరుపతిరెడ్డి, డాక్టర్ గోగుల రాణా ప్రతాపరెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు బన్న ప్రభాకర్, కార్పొరేటర్ చాడ స్వాతి, జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు, వివిధ మోర్చా నాయకులు, బిజెపి జిల్లా నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# ప్రజల్లో పోలీసుల పట్ల నమ్మకాన్ని పెంచండి

**మొదటి పేజీ తరువాయి**

పనిచేయాలని, ఫిర్యాదులుపై వేగంగా స్పందించాలని, ముఖ్యంగా పోలీస్ స్టేషన్ పరిధిలో హన్మకొండ హైదరాబాద్ ప్రధాన రోడ్డు మార్గం వుండటం ద్వారా ఈ మార్గంలో రోడ్డు ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని, నేరాల నియంత్రణలో నిరంతరం అప్రమత్తంగా వుండాలని పోలీస్ కమిషనర్ సూచించారు.పోలీస్ కమిషనర్ వెంట కాజీపేట ఏసిపి తిరుమల్, ఎస్.ఐ రాజ్ కుమార్ మడికొండ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### కాజీపేట పోలీస్ స్టేషన్ సందర్శించిన సిపి

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ బుధవారం కాజీపేట డివిజన్ పరిధిలోని కాజీపేట పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. వరంగల్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా పరకాల పోలీస్ స్టేషన్ ను సందర్శించిన పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, సిసి కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలను సిపి సంబంధిత స్టేషన్ ఇన్స్‌స్పెక్టర్ సుధాకర్ రెడ్డిని అడిగి తెలుసుకొవడంతో పాటు, స్టేషన్ పరిధిలో అత్యధికంగా ఎలాంటి నేరాలు నమోదవుతున్నాయి, స్టేషన్ పరిధిలో ఎన్నిసెక్టార్లు వున్నాయి, సెక్టార్‌వారిగా ఎస్.ఐలు నిర్వహిస్తున్న విధులు, వారి పరిధిలోని రౌడీ షీటర్లు, అనుమానితులు వారి ప్రస్తుత స్థితి గతులను సంబంధిత సెక్టార్ ఎస్.ఐని అడిగి తెలిసుకోవడంతో పాటు స్టేషన్‌వారిగా బ్లూకోల్ట్స్ సిబ్బంది పనితీరుతో పాటు, వారు విధులు నిర్వహించే సమయాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు పలుసూచనలు చేస్తూ నేరాల నియంత్రణకై విజుబుల్ పోలీసింగ్ అవసరమని, ఇందుకొసం నగరంలో నిరంతరం పోలీసులు పెట్రొలింగ్ నిర్వహించాలని పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు సూచించారు.

పోలీస్ కమిషనర్ వెంట కాజీపేట్ ఏసీపీ తిరుమల్, ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి, ఎస్. ఐ.లు నవీన్, శివకృష్ణ, లవణ్ కుమార్ తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# మడికొండలో పావని హాస్పిటల్ ప్రారంభం

**వేద న్యూస్, మడికొండ :**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాజీపేట పట్టణం, వరంగల్ హైదరాబాద్ హైవే మడికొండ మెయిన్ రోడ్ నందు పావని హాస్పిటల్‌ను తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్, మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ నలిమెల పావని మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు అందుబాటులో వరంగల్ ,హనుమకొండ, హైదరాబాద్ స్థాయి వైద్య సేవలు అన్ని రకాలైన ఆపరేషన్లు, 24 గంటలు వైద్య సేవలు అందుబాటులో కలవని, అతి తక్కువ ధరలలో అత్యుత్తమైన అన్ని రకాలైన వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. అనుభవజ్ఞులైన సర్జన్, గైనకాలజిస్ట్‌లు అందుబాటులో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్, వివిధ పార్టీల పలు డివిజన్ల అధ్యక్షులు, నాయకులు, మెట్టుగుట్ట ఆలయ కమిటీల చైర్మన్లు, పిఎసిఎస్ డైరెక్టర్, హాస్పిటల్ సిబ్బంది, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి చదువుల ఆణిముత్యం

**వేద న్యూస్, నల్లగొండ ప్రత్యేక ప్రతినిధి :**



లక్ష్యంతో చదివితే విజయం తథ్యమని వేములపల్లి మండల కేంద్రంలోని ఆమనగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి నర్సింగోజు ఆకాంక్ష నిరూపించింది. బుధవారం వెలువడిన పదవ తరగతి ఫలితాల్లో 600 మార్కులకు గాను 546 సాధించి మండల టాపర్ గా నిలిచింది. దీంతో విద్యార్థి ఆకాంక్షకు సోషల్ మీడియా ద్వారా అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. అదేవిధంగా పాఠశాల విద్యార్థులకు మంచి సాధనను అందించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు యోగిశ్వర్, ఉపాధ్యాయుల బృందానికి, పీఈటీ అనంతుల పుల్లయ్యకు తల్లిదండ్రులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు నర్సింగోజు కవిత -ఆచారి మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య అందించిన ఉపాధ్యాయుల బృందానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. ప్రవేట్ పాఠశాలలో డబ్బు నిలువు దోపిడీ తప్ప విద్య లభించదని పేర్కొన్నారు. ఆమనగల్ పాఠశాల క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిందని అభిప్రాయపడ్డారు. ఈ పాఠశాలలో చదువుకున్న ఎంతోమంది విద్యార్థులు ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారని అన్నారు.



# పదినారాయణ స్కూల్ ప్రభంజనం

**వేద న్యూస్, సూర్యాపేట ప్రతినిధి:**

బుధవారం వెలువడిన పదో తరగతి ఫలితాల్లో నారాయణ ఒలింపియాడ్ హై స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచినట్లు నారాయణ హై స్కూల్ ఏజిఎం రమేష్ రెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రంలోని 65 ఫీట్ రోడ్ లోని నారాయణ హై స్కూల్లో బుధవారం పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి మాట్లాడారు. టి, అక్షయ్600 గాను 580, కె, రిషిత 580, ఆశ్రిత లక్ష్మి 579, 570 కి పైగా ఆరుగురు, 560 కి పైగా 14 మంది, 550 కి పైగా 21 మంది, 530 కి పైగా 41 మంది, 500కు పైగా 56 మంది, సగటున 535 మార్కులు, మా స్కూల్ విద్యార్థి, విద్యార్థినులు అత్యుత్తమ ఫలితాలను సాధించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ హై స్కూల్ ప్రిన్సిపాల్స్ పుష్పలత, శ్వేత, ఏడి నాగరాజు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి

**వేద న్యూస్, ఖమ్మం :**

తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం జిల్లాలో బుధవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా మధిర నియోజకవర్గం చింతకాని మండలం కొదుమూరులో జరిగిన కన్నేటి సురేష్ వివాహానికి, ఖమ్మం నియోజకవర్గం మేకల బిక్షమయ్య నగర్ లోని ఎంబి గార్డెన్స్ , పాలేరు నియోజకవర్గం వెంకటగిరి క్రాస్ రోడ్డులోని శ్రీ హర్ష కన్వెన్షన్, దానవాయిగూడెంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్, కస్నా తండాలో తెల్లబోయిన రత్నాకర్ వివాహ వేడుకకు, రెడ్డిపల్లిలోని అమ్మ ఫంక్షన్ హాల్లో జరిగిన ఓ వివాహ వేడుకకు అదేవిధంగా కూసుమంచి మండలం పాలేరు గ్రామంలో జరిగిన ఓ శుభకార్యానికి హాజరయ్యారు. పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# కూరగాయల మార్కెట్లో గోశాల ప్రారంభం

**మొదటి పేజీ తరువాయి**

దేశ ఐక్యతకు సమగ్రతకు ముక్తకంఠంతో ప్రజలందరూ దేశాన్ని, ధర్మాన్ని సంస్కృతిని, ఆచార, సంప్రదాయాలను ప్రపంచ శాంతిని కాపాడవలసిందిగా కోరుతున్నానని స్వామీజీ అన్నారు. ఈ తీవ్రవాదాన్ని నశింప చేయాలి అంటే దేశంలో గో హత్యని, గో ఎగుమతిని నిషేధించాలని పేర్కొన్నారు. ప్రపంచ మానవులందరూ గోవుని తల్లిగా పూజించి గోవు యొక్క ఉత్పత్తులను ఆహ్వదించి సుఖశాంతులతోనీ జీవిస్తూ అందరూ ప్రపంచ మానవాళి శాంతి కొరకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తోపుచర్ల కృష్ణారావు, గోశాల డోనర్ ఆర్ఎస్ఎస్ వెంకన్న, జనార్దన్ రెడ్డి, వెంకన్న, పులి రాజు, కూరగాయలో అధ్యక్షుడు బిక్షపతి, సిపిఐ పార్టీ నాయకుడు గడ్డం అశోక్, ఏసు, సాంబయ్య, చాంద్ పాషా, కొమరమ్మ, కళమ్మ, భూదేవి, భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073